జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 3 మార్చి 2025 www.prajajyothinews.com పేజీలు :10



## బియ్యాన్ని పరిశీలించిన
# కలెక్టర్ ఫిలిప్పీన్స్ అధికారులు



వివరాలు3లో..



## ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద
# పటిష్టమైన భద్రత

- కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 163 బీఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు
- ఎన్నికల కౌంటింగ్ కి 530 మందిఅధికారులు,సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు
- జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్



నల్గొండ ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి)వరంగల్- ఖమ్మం- నల్లగొండ శాసన మండలి ఉపాధ్యాయ యం.ఎల్.సి ఎన్నికల కౌంటింగ్ కు అర్జాల బావి వేర్ హౌస్ గోడౌన్స్ నందు ఏర్పాటు చేసిన ఎన్నికల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికతో పాటు ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత జిల్లా పరిధిలో ఏ చిన్నపాటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా దాదాపు 530 మంది అధికారులు, సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పి అన్నారు.ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల

వివరాలు4లో..

# 102 కిలోల గంజాయి పట్టివేత




- ఆంధ్రప్రదేశ్ నుంచి మహారాష్ట్ర కు తరలింపు
- నిందితుడి నుండి కారు,రెండు సెల్ ఫోన్లు, నగదు స్వాధీనం
- పక్కా సమాచారం తో పోలీసుల దాడి

యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీ రాజేష్ చంద్ర

చౌటుప్పల్, మార్చి 2( ప్రజా జ్యోతి ) యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం రెడ్డిబావి వద్ద ఏసీపీ పి. మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం అక్రమంగా తరలిస్తున్న 102 కిలోల గంజాయిని చౌటుప్పల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఆదివారం చౌటుప్పల్ ఏసీపి కార్యాలయం లో యాదాద్రి భువనగిరి డీసీపీ రాజేష్ చంద్ర మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించా రు... ఆంధ్ర ప్రదేశ్ నుండి మహారాష్ట్రకు కారు లో గంజాయి తరలిస్తున్నట్టు చౌటుప్పల్ పోలీసులకు పక్కా సమాచారం రావడంతో తనిఖీలు నిర్వహించారు.ఈ క్రమంలో గంజాయి రవాణా చేస్తున్న స్మగ్లర్ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి నుండి రూ.2 వేలు, రెండు సెల్ ఫోన్లు, ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. గంజాయి తరలిస్తున్న వ్యక్తి మహారాష్ట్ర కు చెందిన నాకుల్ కైలాష్ గైక్వాడ్( 36) గా పోలీసు గుర్తించినట్లు

2లో..

## జిల్లా బేస్ బాల్ బాలికల జట్టుకి
# రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం

వివరాలు3లో..



## పరిశ్రమలు పెరిగితేనే....
# ఉపాధి అవకాశాలు పెరుగుతాయి..!

- శ్రీ చక్ర రైస్ ఇండస్ట్రీ ని ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, మార్చి 02,( ప్రజాజ్యోతి ): పారిశ్రామిక అభివృద్ధి జరిగితేనే ఉపాధి అవకాశాలు మెరుగైతాయన్నారు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ ఆర్ ). ఆదివారం వేములపల్లి మండలంలోని శెట్టిపాలెంలో నూతనంగా నిర్మించి న శ్రీ చక్ర రైస్ ఇండస్ట్రీని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్

వివరాలు2లో..



## చల్లా గోవర్ధనమ్మ చిత్రపటం వద్ద సంతాపం



**పెన్ పహాడ్. మార్చి 2. (ప్రజాజ్యోతి):** పౌరాణికం పద్య నాటకాలలో వివిధ పాత్రలు పోషించి. వాటికి జీవం పోసిన ఘనత చల్లా గోవర్ధనమ్మ కు ఉందని నాటక సమాజాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు గిలకత్తుల పుల్లయ్య గౌడ్ అన్నారు. మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామానికి చెందిన కళాకారుని చ ల్లా గోవర్ధనమ్మ ఫిబ్రవరి 18న అనారోగ్యంతో మరణించడం తో ఆదివారం జరిగిన ఆమె పెద్దకర్మ సంతాప సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గోవర్ధనమ్మ కుటుంబ సభ్యులను ఎల్లవేళలా ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం గోవర్ధనమ్మ చిత్రపటంపై పూలు చల్లి సంతాపం వ్యక్తం చేశారు. సంతాపం తెలిపిన వారిలో నాటక సమాజాల సమాఖ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ధనియాకుల సత్యనారాయణ. దాచేపల్లి లక్ష్మి, ధనియాకుల వెంకటేశ్వర్లు, గజ్జల ధర్మారెడ్డి,గుత్తికొండ సుదర్శన్ రెడ్డి. చల్లా సత్యనారాయణ రెడ్డి. గుత్తికొండ పద్మ.కుక్కట్ల మంజుల,చల్లా మురళీకృష్ణారెడ్డి మనుషా, చల్లా హరి కృష్ణారెడ్డి శృతి,తాళ్ల గురుపాదం,బొల్లం లింగయ్య లు పాల్గొన్నారు.

## జి ఆర్ వివేకవాణి పాఠశాల వార్షికోత్సవ వేడుకలు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 02(ప్రజాజ్యోతి):**సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల జిఆర్ వివేకవాణి పాఠశాల 9వ వార్షికోత్సవ వేడుకలు,పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ,ప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గుడిమల్ల సంతోష్ శర్మ మాట్లాడుతూ పాఠశాలను స్థాపించి విజయవంతంగా 8 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తమకు సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ప్రిన్సిపాల్ గుడిమల్ల స్వప్న మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాల ని అన్నారు.గత సంవత్సరం మాదిరిగానే పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించి,మంచి మార్కులు ర్యాంకులతో తల్లిదండ్రుల కు,గురువు లకు,పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.సైన్స్ టాలెంట్ టెస్టులో రాష్ట్రస్థాయిలో 2, 8, 9, 10వ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు షీల్డ్ లు, సర్టిఫికెట్స్,నగదు బహుమతిని అందజేశారు.ఈ వేడుకలలో భాగంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యార్థులువిద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం తో నిరుపేదలకు మేలు...

**- సీఐ జనార్దన్ గౌడ్**



**హాలియా,మార్చి2(ప్రజా జ్యోతి)** ఉచిత వైద్య శిబిరాల తో నిరుపేదలకు ఎంతో మేలు కలుగజేస్తాయని హాలియా సీఐ జనార్దన్ గౌడ్ అన్నారు.ఆదివారం హాలియా పట్టణంలోని ఆదిత్య కేర్ హాస్పిటల్ ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ఇటీవల కాలంలో గుండె జబ్బులు విపరీతంగా పెరిగాయని, హార్ట్ స్ట్రోక్ తో అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. గుండెపోటు గురైన వెంటనే సివిఆర్ ను చేయడం ద్వారా మనిషి ప్రాణాలను కాపాడే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వైద్య శిబిరంలో భాగంగా 500 మందికి బిపి,ఈ పీజీ,షుగర్,బిఎంటి, ఈసీజీ తోడి ఎకో వంటి పరీక్షలను ఉచితంగా చేశారు.అనంతరం రోగులకు అవసరమైన మందులను పంపిణీ చేశారు.మిట్టపల్లి కిరణ్, చీదెళ్ల లింగయ్య సహకారంతో రాగి జావా,పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆదిత్య కేర్ ఆల్ ఎండి డాక్టర్ నులక రవీందర్ రెడ్డి, డాక్టర్ రాఘవేందర్ రెడ్డి,పృథ్వీ రెడ్డి, హార్దిక్,పవన్ తేజ,ఇంద్రసేనారెడ్డి, పాల్వాయి వెంకట్ రెడ్డి,కే.రవీందర్ రెడ్డి,బి ఎల్ ఎన్ రెడ్డి,చెన్ను వీరారెడ్డి,రిక్కల ధనుంజయ రెడ్డి, చెన్ను నర్సిరెడ్డి,నులక వెంకట్ రెడ్డి, చీదళ్ల లింగయ్య,చిట్టిప్రోలు సురేందర్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 102 కిలోల గంజాయి పట్టివేత

**- ఆంధ్రప్రదేశ్ నుంచి మహారాష్ట్ర కు తరలింపు**

**- నిందితుడి నుండి కారు,రెండు సెల్ ఫోన్లు, నగదు స్వాధీనం**

**- పక్కా సమాచారం తో పోలీసుల దాడి**

**యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీ రాజేష్ చంద్ర**






**చౌటుప్పల్, మార్చి 2( ప్రజా జ్యోతి )** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం రెడ్డిబావి వద్ద ఏసీపీ పి. మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం అక్రమంగా తరలిస్తున్న 102 కిలోల గంజాయిని చౌటుప్పల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఆదివారం చౌటుప్పల్ ఏసీపి కార్యాలయం లో యాదాద్రి భువనగిరి డీసీపీ రాజేష్ చంద్ర మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు... ఆంధ్ర ప్రదేశ్ నుండి మహారాష్ట్రకు కారు లో గంజాయి తరలిస్తున్నట్టు చౌటుప్పల్ పోలీసులకు పక్కా సమాచారం రావడంతో తనిఖీలు నిర్వహించారు.ఈ క్రమంలో గంజాయి రవాణా చేస్తున్న స్మగ్లర్ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి నుండి రూ.2 వేలు, రెండు సెల్ ఫోన్లు, ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. గంజాయి తరలిస్తున్న వ్యక్తి మహారాష్ట్ర కు చెందిన నాకుల్ కైలాష్ గైక్వాడ్(36) గా పోలీసు గుర్తించినట్లు తెలిపారు. పంతంగి టోల్ ప్లాజా వద్ద సుమారు 102 కిలోలకు పైగా గంజాయిని పట్టుకున్న సందర్భంగా చౌటుప్పల్ పోలీసులను భువనగిరి డీసీపీ ఎం. రాజేష్ చంద్ర శనివారం అభినందించారు. ప్రోత్సాహక బహుమతిగా పారితోషికాన్ని అందజేశారు.విలేకరుల సమావేశంలో చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి, ఇన్స్పెక్టర్ జి. మన్మథకుమార్, చౌటుప్పల్, భూదాన్ పోచంపల్లి ఎస్ఐలు కె.యాదగిరి, కృష్ణ మల్ సురా, భాస్కర్ రెడ్డి, యాదవ రెడ్డి, భరద్వాజ్, సందీప్, పాపయ్య తదితరులు ఉన్నారు.




# పరిశ్రమలు పెరిగితేనే.... ఉపాధి అవకాశాలు పెరుగుతాయి..!

**- శ్రీ చక్ర రైస్ ఇండస్ట్రీ ని ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్**



**మిర్యాలగూడ, మార్చి 02,( ప్రజాజ్యోతి ):** పారిశ్రామిక అభివృద్ధి జరిగితేనే ఉపాధి అవకాశాలు మెరుగైతాయన్నారు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ ఆర్ ). ఆదివారం వేములపల్లి మండలంలోని శెట్టిపాలెంలో నూతనంగా నిర్మించి న శ్రీ చక్ర రైస్ ఇండస్ట్రీని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ పరిశ్రమలు పెరగటం వలన స్థానికులకు ఉపాధి అవ కాశాలు పెరుగడం తోపాటు రైతులకు అనుకూలంగా ఉంటుందని అన్నారు. యాజమానా ్యలు స్థానికులకు ఎక్కువ ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. నియోజకవ ర్గ అభివృద్ధి కూడా పరిశ్రమలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాల గూడ అసోసియేషన్ అధ్యక్ష ఉపాధ్యక్షులు గౌరు శ్రీనివాస్, గంట సంతోష్ రెడ్డి , గుడి పాటి నవీన్, బండారు కుశలయ్య, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధిలో ముస్లింలు భాగస్వామ్యం కావాలి...!

**- ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**- చిన్న మసీదులో మొదటి రోజు ప్రత్యేక ప్రార్థనలు**



**మిర్యాలగూడ, మార్చి 02,( ప్రజాజ్యోతి ):** నియోజకవర్గ అభివృద్ధిలో ముస్లింలు భాగస్వాములు కావాలన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ). ఆదివారం రంజాన్ పర్వదిన మొదటి రోజు సందర్భంగా పట్టణంలో సీతారాం పురంలోని చిన్న మసీదులో ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవతరించిన మాసంగా పేరుగాంచిన రంజాన్ మాసం లో ప్రతిరోజు ఆ అల్లానిస్మరించుకుంటూ,కఠినమైన ఉపవాస దీక్షలు చేస్తూ తమ పాపాలను శుద్ధి చేసుకునే గొప్ప అవకాశం రంజాన్ ఉపవాస దీక్షలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ దీక్షలను భక్తిశ్రద్ధలతో విజయవంతంగా పూర్తి చేయాలని, అల్లా కృపకు పాత్రులు కావాలని కోరారు. ఆధ్యాత్మిక చింతనతో పాటు మిర్యాల గూడ నియోజకవర్గం అభివృద్ధిలో ముస్లింలు తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలని కోరారు. నియోజకవర్గ ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# బియ్యాన్ని పరిశీలించిన కలెక్టర్ ఫిలిప్పీన్స్ అధికారులు



**హాలియా,మార్చి2(ప్రజా జ్యోతి)**తెలంగాణ రాష్ట్రం నుండి దొడ్డు బియ్యాన్ని ఫిలిప్పీన్స్ దేశానికి ఎగుమతి చేసుకునేందుకు ఒప్పందంలో భాగంగా బియ్యం నాణ్యతను పరిశీలించేందుకు ఫిలిప్పీన్స్ దేశానికి చెందిన అధికారులు నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి ఆదివారం వజ్రతేజ రైస్ క్లస్టర్ లో బియ్యాన్ని పరిశీలించారు.ఫిలిప్పీన్స్ దేశ నిబంధనల ప్రకారం ఐదు శాతం బ్రోకెన్ తో బియ్యం నాణ్యత ఉండాలని నిబంధనలో భాగంగా క్షేత్రస్థాయిలో బియ్యాన్ని పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ప్రభుత్వం మిల్లర్లకు 25శాతం నుండి30 శాతం బ్రోకెన్ తో ఇస్తుండగా ఫిలిప్పీన్స్ దేశానికి ఐదు శాతం బ్రోకెన్ తో ఎగుమతి చేయాల్సి ఉంది. కాగా ఎగుమతి చేసే బియ్యాన్ని ఆ దేశ అధికారులు క్షుణ్ణంగా పరిశీలన చేయడంతో కుకింగ్ ద్వారా బియ్యం నాణ్యతను పరిశీలించనున్నారు.ఇందుకోసం అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనతో నాణ్యతను తేల్చనున్నారు వారి వెంట అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్ జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ జే హరీష్ వైద్య తేజ క్లస్టర్ మేనేజింగ్ డైరెక్టర్ చిట్టిపోలు యాదగిరి,ఇంచార్జి తహసిల్దార్ రఘు,డిటి ముక్తార్ డైరెక్టర్లు చిట్టిపోలు వెంకటేశ్వర్లు,కుక్కడపు రమేష్ చిట్టిపోలు రంజిత్ అసోసియేషన్ నాయకులు పేలపూడి బాలకృష్ణ కొత్త సుదర్శన్ చిత్తనూరు పవన్ పలువురు రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.



# రైతులు పండించిన పంటలకు చట్టబద్ధ హామీలు ఇవ్వాలి

## -సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్




**హుజూర్ నగర్, మార్చి 2 (ప్రజా జ్యోతి):** రైతులు పండించిన పంటలకు చట్టబద్ధ కొనుగోలు హామీ ప్రభుత్వాలు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం హుజూర్ నగర్ పట్టణ, మండల మహాసభలు ఆదివారం హనుమాన్ లింగయ్య భవన్లో జరిగాయి. ముందుగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అరుణ పతాకాన్ని కంబాల శ్రీనివాస్ ఆవిష్కరించి మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను చట్టబద్ధ హామీలు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అన్ని రకాల పంటలకు ఉత్పత్తి ఖర్చుకు 50% (%ఎ%2ం50) కలిపి మద్దతు ధరలను ప్రకటించాలని స్వామినాథన్ కమిషన్ సిఫారసు అమలు చేయాలని వారన్నారు. రెండు లక్షల రుణమాఫీ రైతులందరికీ పూర్తిగా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసాను పంటల సాగు ముందుగానే రైతు భరోసా రైతుల ఖాతాలో జమ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఇంకా అనేకమంది రైతులకు 500 రూపాయలు బోనస్ అందలేదని తక్షణమే వారికి ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కౌలు రైతుల రాష్ట్ర కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ మాట్లాడుతూ కౌలు రైతుల్ని గుర్తించి అన్ని పథకాలను అమలు చేయాలని మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం మాజీ నాయకులు ఎల్లావుల రాములు మాట్లాడుతూ పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మహాసభకు అధ్యక్ష వర్గంగా జక్కుల రమేష్, పోనుబాటి వాసుదేవరావు వ్యవహరించారు. మహాసభకు ప్రారంభం ముందుగా అమరజీవి కామ్రేడ్ అతుల్ కుమార్ అంజన్, అమరులైన రైతులకు ఒక్క నిమిషం పాటు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు ఎం వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు గుండు వెంకటేశ్వర్లు, ఎల్లావుల రమేష్, మామిడి నరసయ్య, కందుల వెంకటేశ్వర్లు,, మామిడి వెంకయ్య, జక్కుల శ్రీనివాస్,ఎల్లావుల ఉమా, చెన్న గాని సైదులు, జడ వెంకన్న, బత్తిని మల్లయ్య, కుడి తొట్టి స్వామి, తదితరులు పాల్గొన్నారు.




# ఏకే ఫౌండేషన్ జాబ్ మేళా కి విశేష స్పందన



విద్య ఉపాధి లక్ష్యంగా చేసుకుని గ్రామీణ నిరుపేద యువతి యువకుల కోసం నిర్వహిస్తున్న జాబ్ మేళాలకు విశేష స్పందన లభిస్తుందని ఏకే ఫౌండేషన్ చైర్మన్ అనిల్ కుమార్ అన్నారు.ఆదివారం హాలియా పట్టణంలోని శ్రీ శ్లోక పాఠశాలలో నిర్వహించిన జాబ్ మేళాకు క్వస్ క్రాస్,పోక్షా కాన్ కంపెనీలు విచ్చేసినాయి.ఈ మేళాకు నల్లగొండ దేవరకొండ మిర్యాలగూడ నాగార్జునసాగర్ సాగర్ నియోజకవర్గాల నలుమూలల నుండి అధిక సంఖ్యలో నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.జాబ్ మేళాలో పాల్గొని ఎంపికైన 50 మంది నిరుద్యోగ యువకులకు నియామక పత్రాలు అందజేశారు. సందర్భంగా ఏకే ఫౌండేషన్ చైర్మన్ అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్య ఉపాధి కల్పన ద్వారానే సామాజిక వికాసం అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.గ్రామాలలో నిరుద్యోగ యువతీ యువకులు నైపుణ్యాలు మెరుగుపరచుకొని అవకాశాలను అందిపుచ్చుకోవాలని తెలిపారు. నిరుపేద యువకుల అభివృద్ధి కోసం ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు సునీల్ రావు,రాధిక రాజిరెడ్డి,శ్లోక స్కూల్ అధ్యాపకులు రాకేష్,మాజీ ఉపసర్పంచ్ తుమ్మర గోటి రమేష్, ఫౌండేషన్ సభ్యులు మన్నెం కోటి,మోకారాల అనిల్, మేకల మహేష్ యాదవ్,శేఖర్ గౌడ్,రావుల రాము యాదవ్,మోహన్ చారి,గంగుల అంజి యాదవ్, చరణ్ యువతి యువకులు పాల్గొన్నారు.



# జయ పాఠశాలలో ఘనంగా సైన్స్ ఫెయిర్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 02(ప్రజాజ్యోతి):**సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జయ పాఠశాలలో ఆదివారం జయ సృష్టి-2025 పేరిట సైన్స్ ఫెయిర్ ను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో భాగంగా సంస్కృతి,సంప్రదాయాలు తెలిపే బొమ్మల కొలువు,భయకంపితులను చేసిన డెవిల్ హౌస్,హైడ్రాలిక్ మిషన్స్,పిఎస్ఎల్వీసీ నమూనాలు,నానో ట్యూబ్ నమూనా,ఎలక్ట్రానిక్ హోమ్ అప్లయన్స్ కంట్రోల్ బై రిమోట్,ఫుడ్ కోర్ట్,స్పేస్ రూమ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.మెడికల్ క్యాంపులో తల్లిదండ్రులు తమ పిల్లలచే పరీక్షలు చేయించుకుని తమ పిల్లలను డాక్టర్లుగా చూసి ఆనందించారు.ఈ ప్రదర్శనలో విద్యార్థులు తమ పాఠ్య పుస్తకాలలోని వివిధ అంశాలను ప్రయోగాల రూపంలో వివరించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన సూర్యాపేట ఎంఈఓ శేషగాని శ్రీనివాస్, సెక్టోరియల్ ఆఫీసర్ జనార్ధన్ మాట్లాడుతూ సమాజంలోని సమస్యలను కనుగొని వాటికి పరిష్కార మార్గాలు చూపడానికి సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.జయ సృష్టి కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను, శాస్త్రీయ నైపుణ్యాన్ని పెంపొందిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు జెల్లా పద్మ,బింగి జ్యోతి,ఉపాధ్యాయులు, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా బేస్ బాల్ బాలికల జట్టు కి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం



**మిర్యాలగూడ. మార్చి 02, ( ప్రజాజ్యోతి ):** రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలలో జిల్లా బాలికల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచిందని జిల్లా బేస్బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు అమరావతి సైదులు, చిర్ర మలేష్ యాదవ్ లు తెలిపారు. ఆదివారం మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఐఓసీ గ్రౌండ్ నందు మూడు రోజులుగా సాగిన తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బేస్ బాల్ బాలబాలికల క్రీడా పోటీలు ఆదివారం ముగిసాయన్నారు . ఈ పోటీల్లో సూపర్ 8 కి క్వాలి ఫై అయిన క్రీడాకారులు సెమి ఫైనల్లో మేడ్చల్ జిల్లా జట్టు పై 8 - 18 స్కోర్ తో ఘన విజయం సాధించి ఫైనల్ చేరుకునారని, ఫైనల్స్ లో నిజామాబాద్ జిల్లా జట్టు విజయం సాధించగా నల్గొండ జిల్లా జట్టు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుందన్నారు . విజేతలను కోచ్ మేనేజర్స్ మౌనిక, మంజుల,శంకర్, వెంకటేష్ లను బేస్ బాల్ అసోసియేషన్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి శ్వేత, ట్రెజరర్ చిన్ని కృష్ణ, అమరావతి సైదులు, చిర్ర మల్లేష్ యాదవ్ లు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# ఇంద్రియాలలో మద్యం బంద్.. సర్వత్రా హర్షం



**భూదాన్ పోచంపల్లి, మార్చ్ 02 (ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని ఇంద్రియాల గ్రామస్తుల ఒక ఆలోచన మిగతా గ్రామాలను ఆలోచింపజేస్తున్నాయి. ఆ గ్రామంలో మద్యం విక్రయాలు విచ్చలవిడిగా సాగు తుండటంతో ఆదివారం రోజున అందరూ కలిసి గ్రామ పంచాయతీ వద్ద సమావేశమయ్యారు. గ్రామాని మద్య నిషేధిత గ్రామంగా మార్చాలని నిర్ణయించారు. వెంటనే అనుకుందే తనువుగా ఇకపై గ్రామంలో బెల్ట్ షాపులు ఉండకూడదని ఒక తీర్మానం చేసి ఈ మేరకు ఒక ఒప్పందం పత్రం రాసుకున్నారు. వెంటనే అందరూ మద్యం వ్యతిరేకంగా గ్రామ యువతతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ తీర్మానాన్ని ఎవరు ఉల్లంఘించి మద్యం విక్రయిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని తెలుపుతూ ఎవరైనా అతిక్రమిస్తే 25 వేల జరిమానా, అలాగే సమాచారం అందించినవారికి రూ. 5వేల బహుమతిని అందించాలని నిర్ణయించారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం మద్యం అని మద్యం మత్తులో యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉండాలనేది గ్రామస్తుల ఆలోచన. వారు తీసుకున్న నిర్ణయంపై ప్రతి ఒక్కరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆ నిర్ణయంతో మిగతా గ్రామాలకు ఒక సవాలు విసిరారు అనేది ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తుంది. చూడాలి ఇంకా రాను రాను మిగతా గ్రామాల్లో కూడా మద్యం నిషేధం జరగొచ్చు చూడాలి.

